నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

## నారాయణపేట

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023

MAHABUBNAGAR NARAYANPET

పేజీలు : 12 PAGES



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ మంత్రి నాగం

- బీఆర్ఎస్‌లోకి నాగం జనార్దన్‌రెడ్డి
- వాడిపోయిన 'కమలం' : బీఆర్ఎస్‌లోకి మాజీ మంత్రి చంద్రశేఖర్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హీటెక్కిన రాజకీయాలు



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



జీఎంఆర్‌కు టికెట్ రద్దు చేయాలంటూ కొత్తకోటలో నిరసన చేపడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

# ప్రతిపక్షాలకు ఝలక్

వివరాలు 4లో..

- 'చేయి' వదిలి 'కారు' ఎక్కుతున్న ప్రధాన నేతలు
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్
- రేవంత్‌పై దేవరకద్ర నాయకుల నిప్పులు
- 'జీఎంఆర్' టికెట్ రద్దు చేయాలని ఆందోళనలు
- అధిష్టానం నిర్ణయంపై తేరుకోని మేఘారెడ్డి
- వనపర్తిలో తన మద్దతుదారులతో సమావేశం

### కాంగ్రెస్‌కు షాక్‌మీద షాకులు

ప్రతిపక్ష పార్టీలకు షాక్ మీద షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులను ఖరారు చేసినప్పటి నుంచి అసంతృప్తి సెగలు రగులుతుండగా.. ఎంతటికీ చల్లారడం లేదు. కాంగ్రెస్, బీజేపీలను సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా వీడి బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డబ్బులకు టికెట్లను అమ్ముకుంటున్నాడని, పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన తనను కాదని వేరేవారికి కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన గుర్రుగా ఉన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. నాగంను బీఆర్ఎస్‌లోకి రావాలంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గం నుంచి ప్రదీప్‌కుమార్ గౌడ్‌ను కాదని జి.మధుసూదన్‌రెడ్డికి కేటాయించడంతో ఆ పార్టీ నేతలు తిరుగుబాటుకు దిగారు. ఆయా మండలాల్లో కాంగ్రెస్ నేతలు ఎక్కడికక్కడ ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తున్నారు. జీఎంఆర్‌కు టికెట్‌ను వెంటనే రద్దు చేయాలని.. లేకుంటే పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తున్నారు. వనపర్తి నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ మేఘారెడ్డి షాక్ నుంచి తేరుకోవడం లేదు. తన మద్దతుదారులతో సమావేశమై టీపీసీసీ చీఫ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించకుంటే స్వతంత్రంగా బరిలో దిగి.. చిన్నారెడ్డికి డిపాజిట్లు గల్లంతు చేస్తామని శపథం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ బీజేపీ టికెట్ కోసం మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ దరఖాస్తు చేసుకున్నా.. ఆయనను కాదని రాజకీయ అనుభవం లేని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కొడుకు మిథున్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో షాక్‌కు గురై పార్టీకి రాజీనామా చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ బండ ప్రకాశ్.. చంద్రశేఖర్‌ను బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించగా మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## ప్రతి ఇంటికీ సంక్షేమం

- పార్టీలకతీతంగా తెలంగాణలో అభివృద్ధి
- కుట్రదారులను నమ్మితే నష్టపోతాం
- రైతుబంధు ఆపాలని ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

8



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రచార వాహనంపై మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కాంగ్రెస్‌ను నమ్మితే కష్టకాలమే..

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- పదేండ్లలోనే అరవై ఏండ్ల ప్రగతి..
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- గులాబీ పార్టీలో చేరిన కాంగ్రెస్ నేతలు

8



బీఆర్ఎస్‌లో చేరిన తిమ్మాయిపల్లి తండా వాసులతో ఎమ్మెల్యే ఆల

## యువత చూపు బీఆర్ఎస్ వైపే..

- అభివృద్ధికి ఆకర్షితులై 'గులాబీ' గూటికి..
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- కారెక్కిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

8



బీఆర్ఎస్‌లో చేరిన మసిగుండ్లపల్లి గ్రామ నాయకులు

## 30 రోజులు కష్టపడి పనిచేయాలి

- అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- పేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు

8



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం
- సీఎం సభాస్థలి పరిశీలన

8